



## అందరూ మొక్కలు నాటాలి,పర్యావరణాన్ని కాపాడాలి

అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల

జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం జిల్లా ప్రతినిధి)

పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అని అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.అఖిల అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి తమ తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కను నాటాలని వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూనూరు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఆకుల రాములు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సృజన కుమారి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ పి. శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కంప అక్షయ, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## కర్ర మోహన్ రెడ్డి భౌతిక కాయానికి కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి



కొత్తగూడ, జూన్ 05 (వుదయం ప్రతినిధి): కొత్తగూడ మండల బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి తండ్రి కర్ర మోహన్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కన్నుమూశారు.?ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు శుక్రవారం మండలంలోని కోనాపూర్ గ్రామానికి చేరుకుని మోహన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఘన నివాళులర్పించారు.?వారి కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించారు. మోహన్ రెడ్డి మృతి పట్ల తమ తీవ్ర సానుభూతిని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో ?తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి?కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య?జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ విజయ్ రూప్ సింగ్ ?స్థానిక సర్పంచ్ కుంజ బిక్షపతి?జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ వల్లపు రంజిత్?గ్రామ కమిటీ అధ్యక్షులు బోల్లం ఐలయ్య?కాంగ్రెస్ నాయకులు సుభాష్ రెడ్డి, కే భాస్కర్ రెడ్డి, రాజు కోనాపూర్ గ్రామ కమిటీ నాయకులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మోహన్ రెడ్డికి అంతిమ నివాళులు అర్పించారు.

## జిల్లా రవాణా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకన్న



జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం జిల్లా ప్రతినిధి)

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా వెంకన్న బాధ్యతలు స్వీకరించారు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఐడిఓసి కార్యాలయంలో అయన కలిసి మొక్కను అందజేశారు. భూపాలపల్లి జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ సంధాని జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జగిత్యాల జిల్లాలో సేవలందిస్తున్న వెంకన్నను భూపాలపల్లి జిల్లాకు నియమించారు. ములుగు జిల్లాన నుండి బదిలీపై వచ్చిన ఎంవిఐ శ్రీనివాస్ కూడా జిల్లా కలెక్టర్ కు మొక్కను అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని కి సన్మానించిన చైర్మన్ కోట రాజబాబు



మహాదేవపూర్ జూన్ 05(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని గరిగె రిఖిత పదవతరగతి పరీక్షల్లో 561/600 మార్కులు సాధించి, బాసర రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం - ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిందన సందర్భంగా శుక్రవారం భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. రిఖిత ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరాలని ఆకాంక్షించారు.

# ఆర్టీసీ బస్సులో చోరీ-మూడున్నర తులాల బంగారం అపహరణ!





కొత్తగూడ, జూన్ 5(వుదయం ప్రతినిధి):ఆర్టీసీ బస్సులో ప్రయాణికులను ఆసరాగా చేసుకుని జేబుదొంగలు రెచ్చిపోయారు. బ్యాంకు నుంచి తెచ్చుకున్న బంగారాన్ని అత్యంత చాకచక్యంగా దొంగిలించిన ఘటన కొత్తగూడ మండలంలో కలకలం రేపింది.

**ఘటన వివరాల్లోకి వెళ్తే...**

?కొత్తగూడ మండలం పోగుళ్లపెల్లి గ్రామానికి చెందిన భూక్య మౌనిక అనే మహిళా శుక్రవారం బ్యాంకు నుండి తన దగరున్న మూడున్నర తులాల బంగారాన్ని విడిపించుకుని, తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కింది. కాగా, శుక్రవారం స్థానికంగా వారపు సంత కావడంతో బస్సు ప్రయాణికులతో తీవ్ర రద్దీగా మారింది.?ఈ రద్దీని ఆసరాగా చేసుకున్న గుర్తుతెలియని దుండగులు, భూక్య మౌనిక బ్యాగులో ఉన్న మూడు తులాల బంగారాన్ని దొంగిలించారు. కొద్దిసేపటి తర్వాత బంగారు ఆభరణాలు మాయమైనట్లు గమనించిన బాధితురాలు బస్సులో ఒక్కసారిగా కేకలు వేసింది.?బాధితురాలు లబోదిబోమనడంతో అప్రమత్తమైన బస్సు డ్రైవర్, కండక్టర్ ప్రయాణికులతో సహా బస్సును నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు బస్సులోని ప్రయాణికులను, వారి లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, అప్పటికే దొంగతనానికి పాల్పడిన దుండగులు బస్సు దిగి పరారైనట్లు పోలీసులు గుర్తించారు.

బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సంత రోజుల్లో రద్దీని బట్టి దొంగలు ఇటువంటి వల విసురుతుంటారని, ప్రయాణికులు తమ విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఏడుగురికి జైలు శిక్ష, జరిమానా



వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 5.

మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఏడుగురు వ్యక్తులకు నర్సంపేట కోర్టు రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 2,000 జరిమానా విధించిందని నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న క్రింది వ్యక్తులు పట్టుబడ్డారని సిఐ శ్రీనివాస్ తెలియజేశారు. వంక్డొత్ మోహన్ (48), వీర్య తండా

మెడబోయిన హరీష్ (30), ఇటుకపల్లి

ఎరుకల రవీందర్ (40), బంజారాపల్లి

గోదాటి వెంకన్న (55), నాగుర్లపల్లి

గోదాటి మల్లేష్ (36), నాగుర్లపల్లి

ఏసబోయిన వెంకన్న (45), కమలాపురం

ఎంబడి మనోజ్ (25), మనుగొండ

పోలీసులు నమోదు చేసిన కేసుల మేరకు నిందితులను శుక్రవారం (05-06-2026) నర్సంపేటలోని అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీ పి. గిరిధర్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి ఏడుగురికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున జరిమానా విధించారు. అనంతరం వారిని మహబూబాబాద్ జైలుకు తరలించినట్లు నర్సంపేట ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. పోలీసుల హెచ్చరిక

మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.

# ఇసుక క్వారీలో ఆగని దోపిడీ.?

### కాంట్రాక్టర్ లకు అధికారుల భరోసా.!

### బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ రాకేష్



మహాదేవపూర్ జూన్ 05(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఇసుక క్వారీలలో అక్రమ లోడింగ్ ఛార్జీల దోపిడీని అరికట్టాల్సిన అధికారులు కాంట్రాక్టర్ లకు అన్ని తాము చూసుకుంటామంటూ భరోసా ఇస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ టౌన్ ప్రెసిడెంట్ కూరతోట రాకేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా ఇసుక క్వారీల నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోవడంలేదని ఆవేదనతో ఆరోపించారు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఇసుక క్వారీలలో ఒక లారీకి లోడింగ్ ఛార్జీ పేరిట 2100, కాంట 200, జేసీబీ ఆపరేటర్‌కు 200 చొప్పున మొత్తం 2500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. 12 టైర్ల లారీలో ఇసుక రవాణా కోసం 11,600 రూపాయలు ఆన్లైన్లో డీడీకి చెల్లించినా నిబంధనల ప్రకారం 26 టన్నులు పాసింగ్ రావాలని దానిలో దాదాపుగా రెండు టన్నుల ఇసుక పాసింగ్ రావడం లేదని 14 టైర్ల లారీలో ఇసుక రవాణాకు 14,300 ఆన్లైన్లో చెల్లించి లోడింగ్ కోసం క్వారీలోకి వెళ్లగా 32 టన్నుల కంటే ఇసుక తక్కువ వస్తుందని దీంతో లారీ యజమానులు, డ్రైవర్లపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా అధిక లోడింగ్ ఛార్జీలు వసూలు చేయడం పట్ల లారీ అసోసియేషన్ తోపాటు భారం తమపై పడుతుందని వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇసుక క్వారీ నిర్వాహకులు నిర్ణయించిన మొత్తాన్ని చెల్లించని లారీలను పక్కన పెట్టి లోడింగ్ చేయబోమని హెచ్చరిస్తుండటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన డీజిల్ ధరలు, టోల్ ఫీజులు, వాహన నిర్వహణ ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న లారీ యజమానులపై ఇలాంటి అక్రమ వసూళ్లు మరింత భారంగా మారుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ తక్షణమే స్పందించి, క్వారీలలో అక్రమ లోడింగ్ ఛార్జీలు వసూలు చేస్తున్న వారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, లారీ యజమానులతోపాటు డ్రైవర్లకు వినియోగదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# పేదల పక్షానే కమ్యూనిస్టులు

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నల్లబెల్లి, జూన్ 5(వుదయం):అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం పేద ప్రజల పక్షాన నిలిచి పోరాడేది కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగిన సిపిఐ రాజకీయ శిక్షణ తరగతుల ముగింపు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రపంచంలో పేదలు, కార్మికులకు ఎర్రజెండా పార్టీలే దిక్కని. పెట్టుబడిదారీ పార్టీలు అధికారం పోతే అంతరించిపోతాయని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రజల పన్నులతో ధనవంతులను పెంచిపోషిస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో, నిజాం విముక్తి పోరాటంలో సిపిఐ వీరోచిత పాత్ర పోషించిందని గుర్తుచేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లబెల్లి మండలంలో సిపిఐ తరపున సామాన్య వర్గాల ప్రజలు పోటీకి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పినందుకు గాను కూనంనేనిని స్థానిక ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ కార్మికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. బాషుమియా, జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన

**ప్రైమరీ స్కూల్లో ప్రీ ప్రైమరీ స్కూలు ప్రారంభం.**

**ఉపాధి పనుల వద్ద కూలీలకు విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించాలని అవగాహన.**

**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం.**

**ప్రధానోపాధ్యాయురాలు బి విజయలక్ష్మి.**

ఖానాపురం, జూన్ 5 (వుదయం ప్రతినిధి):ప్రైవేటు పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనను ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తున్నట్లు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు బి విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని మంగళవారిపేట గ్రామంలోని ప్రైమరీ స్కూల్ లొ ప్రీ ప్రైమరీ స్కూల్ కూ అనుమతులు వచ్చాయని ప్రధానోపాధ్యాయులు తెలుపుతూ, గ్రామ సర్పంచ్ గొంది సుజాతనాగేశ్వర్ రావు తో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కూలీలను మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ బట్టలను ఉదయం అల్పాహారం రుచికరమైన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తూ, ప్రైవేటు పాఠశాల కంటే మెరుగైన విద్యను ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారని కూలీలకు తెలుపుతూ, ప్రైవేటు పాఠశాలకు మీ పిల్లలను పంపించి ఫీజులు కట్టలేక ఇల్లు ఒళ్ళు గుల్ల చేసుకోవద్దని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ, మీ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయురాలు విద్యార్థుల తల్లిదండ్రులను కూలీలను కోరుతూ ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధన అందించడం కోసము ఒక టీచర్, ఒక ఆయా పోస్టు కలదని తెలుపుతూ,ఈ పోస్టుకూ ఆసక్తి కలవారు అప్లై చేసుకోవచ్చునని ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము, గ్రామపంచాయతీ పాలకవర్గం, సిబ్బంది, ఉపాధి కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు.



నర్సంపేట వుదయం ప్రతినిధి జూన్ 5.

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కోర్టు ప్రాంగణంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు మహమ్మద్ యూసుఫ్, పి. గిరిధర్, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఎస్. కిరణ్ కుమార్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన మరియు పచ్చని వాతావరణాన్ని అందించవచ్చని అన్నారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా అంతే ముఖ్యమని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి తీవ్ర ముప్పుగా మారిందని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని కొంత మేర నియంత్రించవచ్చని తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అలాగే పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి వ్యక్తి కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు సమాజానికి సానుకూల సందేశాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## నరిశెట్టి ఆగ్నేసమ్మ గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి

చెన్నారావుపేట జూన్ 5. (వుదయం న్యూస్ ప్రతినిధి)

చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయిహపాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నరిశెట్టి కప్పరాజు, బాలస్వామి గార్ల తల్లి నరిశెట్టి ఆగ్నేసమ్మ గారు మరణించిన విషయం తెలుసుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో. మండల ఎన్నికల కన్వీనర్ అశోక్ యాదవ్. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండవీటి ప్రదీప్ కుమార్. సర్పంచ్ ధరావత్ రమేష్ .మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు కిషోర్. నరేష్ గౌడ్. మంద వెంకన్న గౌడ్ ,వార్డు మెంబర్ లావుడ్య చందూలాల్. గిరిబాబు. రాజు. రాజారావు. కప్పరాజు. సలీం. రాములు. కార్యకర్తలు,పార్టీ నాయకులు. గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అజరా హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలి


## వైద్యం పేరుతో దోపిడీ

బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు అంబాల ప్రశాంత్



హనుమకొండ, జూన్ 05 (వుదయం ప్రతినిధి) : ములుగు రోడ్ లోని అజరా హాస్పిటల్ ప్రజలను వైద్యం పేరుతో దోపిడీ చేస్తుందని హనుమకొండ జిల్లా బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షుడు అంబాల ప్రశాంత్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ములుగు జిల్లాకు చెందిన ఓ గర్భిణీ స్త్రీ ఇటీవలఆజారా హాస్పిటల్ లో అడ్మిట్ అయ్యింది. గైనకాలజిస్ట్ డాక్టర్ స్వరూప రాణి నిర్లక్ష్యం వల్ల నవజాత శిశువు మృతి చెందడం, తల్లి గర్భసంచిని తొలగించినట్లు బాధిత కుటుంబం ఆరోపించిందని తెలిపారు. తక్షణమేజిల్లా కలెక్టర్ చాహుత్ బాజ్ పాయి వైద్యాధికారి చే విచారణ జరిపించాలని కోరారు. నేరం రుజువు అయితే డాక్టర్ స్వరూప రాణి, అసరా హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రశాంత్ కోరారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కు విద్యార్థుల ఎంపిక



పెద్దవంగర, జూన్ 5 (వుదయం ప్రతినిధి):నేషనల్ మీన్స్–కమ్–మెరిట్ స్కాలర్షిప్ కు మండలం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన తమ్మిశెట్టి దీక్షిత, మహమ్మద్ సబీహా బేగం, అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల నుండి వేముల సుమశ్రీ ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థుల నిరంతర కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల సమర్థవంతమైన మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించి ప్రభుత్వ పాఠశాలలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# నాన్ పొలిటికల్ జేఏసీ సమావేశం



పరకాల జూన్ 5 (వుదయం ప్రతినిధి): శుక్రవారం రోజున నాన్ పొలిటికల్ జేఏసీ సమావేశము చైర్మెన్ డా.సిరికొండ శ్రీనివాసాచారి ఆధ్వర్యం లో స్థానిక ఎస్. వి. కళాశాలలో జరిగింది. ఈ సమావేశంలో ఆ రోజుల్లో ఉద్యమం లో చురుకుగా పాల్గొన్న కొందరు ప్రముఖులు పాల్గొని తెలంగాణ ఉద్యమం లో సాహసోపేతంగా పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ చేపట్టబోయే అంశాల పై కులంకుశముగా చర్చించి ఈ క్రింది విషయాల పై తీర్మానాలు చేయడం జరిగింది. 1.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమము లో పాల్గొన్న ఉద్యమ కారులను గుర్తించేందుకు ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల సభ్యులు ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించనైనది. 2.తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ ప్రకటించిన నిబంధనలను తిరిగి పరిశీలించి ఉద్యమము లో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులకు న్యాయం చేకూర్చాలని తీర్మానించనైనది. ఈ సమావేశంలో ఎడ్ల సుధాకర్,మెరుగు శ్రీనివాస్,రేపాల నర్సింహరాములు బి.ప్రభాకర్ రెడ్డి ఏ.జనార్ధనరావు,ఒంటేరు రాజమౌళి, ఆర్. రాఘవరెడ్డి, బి. మొగిలయ్య, బాసాని సోమరాజు,వీణవంక రాజు,సూత్రపు శివాజీగణేష్ తదితర ఉద్యమ కారులు పాల్గొన్నారు.

# దమ్మపేట ఎస్సై రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆటో డ్రైవర్స్ యూనియన్



దమ్మపేట జూన్ 5 (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం దమ్మపేట ఆటో డ్రైవర్స్ నూతనంగా నియమింపబడ్డ ఎస్సై రాజేష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ఆటో డ్రైవర్స్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఐ రాజేష్ కి తెలియజేశారు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు సంకు రమేష్, గట్ల కుమారస్వామి, సేనాపతి హరిప్రసాద్, పందూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఘనంగా 'వాస్తు గృహగణితామృతం' పుస్తకావిష్కరణ

***ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ వేద పండితులు కారెంపూడి కృష్ణమూర్తి, ఆకోజు రామాచార్యులు, శ్రీ రామోజు బ్రహ్మచారి. గ్రంథ కర్త కసివోజ్జల శివకృష్ణాచార్యులను అభినందించిన గ్రామ ప్రముఖులు.***



చెన్నారావుపేట జూన్ 5. ( వుదయం ప్రతినిధి) చెన్నారావుపేట మండలం, కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఒక అద్భుతమైన సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమానికి వేదికైంది. ఆలయ అర్చకులు, ప్రముఖ యువ పండితులు కసివోజ్జల శివకృష్ణాచార్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా రచించిన వాస్తు గృహగణితామృతం గ్రంథాన్ని ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ వేద పండితులు బ్రహ్మశ్రీ కారెంపూడి కృష్ణమూర్తి, ఆకోజు రామాచార్యులు, శ్రీ రామోజు బ్రహ్మచారి విచ్చేశారు. వారితో పాటు కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్ మండల నరసింహారావు తదితరులు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి, తొలి ప్రతిని ఆలయ దైవ సన్నిధిలో ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ: రచయిత కసివోజ్జల శివకృష్ణాచార్యులు గత ఐదు సంవత్సరాలుగా అహర్నిశలు శ్రమిస్తూ ఎంతోమంది ప్రముఖ వాస్తు, వేద పండితుల అమూల్యమైన సూచనలు, సలహాలు తీసుకుంటూ ఈ గ్రంథాన్ని రచించారని కొనియాడారు. సాంప్రదాయ వాస్తు శాస్త్ర నియమాలను, గృహ నిర్మాణ గణితాన్ని సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సరళంగా వివరించడం ఈ పుస్తకం యొక్క ప్రత్యేకత అని వారు స్పష్టం చేశారు. చిన్న వయసులోనే అద్భుత ప్రతిభ. ఇంత చిన్న వయసులోనే వాస్తు శాస్త్రంపై పట్టు సాధించి, సమాజానికి ఎంతో ఉపయోగపడే 'వాస్తు గృహగణితామృతం' లాంటి ప్రామాణిక గ్రంథాన్ని శోధించి రాయడం సామాన్యమైన విషయం కాదు. ఇది శివకృష్ణాచార్యుల ప్రతిభకు, శాస్త్రంపై ఆయనకున్న అంకితభావానికి నిదర్శనం" అని వేద పండితులు ప్రశంసించారు. ఈ పుస్తకం గృహ నిర్మాణం చేపట్టే ప్రతి ఒక్కరికీ, అలాగే వాస్తు నిపుణులకు ఒక దిక్సూచిలా ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో శివకృష్ణాచార్యులు మరిన్ని ఆధ్యాత్మిక, శాస్త్రీయ గ్రంథాలను రచించి సమాజానికి అందించాలని కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, ఉప సర్పంచ్ మండల నరసింహారావు, గ్రామస్తులు కోరారు. అనంతరం రచయితను వేద పండితులు, గ్రామ పెద్దలు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు, గ్రామ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**– వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



వరంగల్ క్రైం, జూన్ 05 (వుదయం ప్రతినిధి) : భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఐపీఎస్ గారు పేర్కొన్నారు.

ప్రజాపాలన––ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందితో కలిసి పండ్ల మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అటవీ సంపద క్రమంగా తగ్గిపోతుండటం, పచ్చదనం స్థానంలో కాంక్రీట్ నిర్మాణాలు పెరుగుతుండటం, వాహనాలు , పారిశ్రామిక ప్రాంతాల నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందన్నారు. దీనివల్ల వాతావరణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని, సమయానికి వర్షాలు కురవకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వంటి పరిణామాలు ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని తెలిపారు.

ఈ పరిస్థితులకు ప్రధాన కారణం పచ్చదనం తగ్గిపోవడమేనని పేర్కొన్న ఆయన, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. విస్తృత స్థాయిలో మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ద్వారా రాబోయే తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డీసీపీలు అంకిత్ కుమార్, దారా కవిత, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నర్సింహారావు, నాగయ్య, అంతయ్య, సురేంద్ర, ఆర్ఐలు సతీష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీధర్తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జూన్ 05(వుదయం విలేకరి) ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు 6వతేది శనివారం భూపాలపల్లి మండల పరిధిలోని గుర్రంపేట గ్రామంలో జరుగనున్న ప్రజాదర్బార్ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నిర్వహించనున్న ప్రజాదర్బార్ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు భూపాలపల్లి. మండలం గుర్రంపేట గ్రామంలో రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క నిర్వహించనున్న ప్రజాదర్బార్ కార్యక్రమ ఏర్పాట్లుపై శుక్రవారం అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో ప్రజాదర్బార్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు దారుల కొరకు ప్రత్యేక కౌంటర్లు, ఇతర అంశాలకు సంబంధించి మరొక కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ములుగు నియోజక వర్గ పరిధిలోకి వచ్చే 5 గ్రామ పంచాయతిలకు చెందిన ప్రజలు వారి వారి సమస్యల దరఖాస్తులు లిఖిత పూర్వకంగా అందచేయాలని సూచించారు. ప్రజలు ఇచ్చిన దరఖాస్తుకు తక్షణమే రసీదులు ఇవ్వడంతో పాటు ప్రజావాణి పోర్టల్ లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కౌంటర్లు వారిగా ఎన్ని దరఖాస్తులు ఏ ఏ విభాగాలకు వచ్చాయో నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ అన్ని శాఖల జిల్లా అధికారులు,భూపాలపల్లి తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానం





భూపాలపల్లి జూన్ 05 (వుదయం విలేకరి) గణపురం మండలం చెల్పూర్ గ్రామ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో పాసై అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం చేనేత వస్త్రాలతో ఘనంగా సన్మానించారు


ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి సంఘం నాయకులు భీమనాథుని సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తుకు బాట వేసుకోవాలని రాబోకాలంలో డాక్టర్లుగా ఇంజనీర్లుగా లాయర్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని దేశ అభివృద్ధితోపాటు కుటుంబ ఆర్థిక ఎదుగుదలకు కృషి చేసి మంచి పేరు తేవాలని సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు కోరారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు దుంప. నర్సయ్య, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు: శాలిమల. రాజేందర్, బూర. ప్రవీణ్, దుంప. రమేష్,వావిలాల సంపత్,బోర్ మల్లికార్జున్, బూర వెంకటేష్,దుంప. సారయ్య. రెబ్బ. శ్రీనివాస్, మోతుకూరి. రవి, కోమాకుల. గంగరాజు, దుంప. రాములు. తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు అక్రిడేషన్ కార్డులు పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం జిల్లా ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులకు అక్రిడేషన్ కమిటీ జిల్లా చైర్మన్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అక్రిడేషన్ కార్డులు పంపిణీ చేశారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అక్రిడేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందించి సాల్వలతో సన్మానించారు అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ్ నియర్ జర్నలిస్టులైన అక్రిడేషన్ కమిటీ సభ్యులకు 2026 నుండి 2028 సంవత్సరం వరకు గడువు గల అక్రిడేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా కీలక స్తంభమని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు విశేష సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాస్, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు కాత్యం సతీష్, శ్యామ్, మంతెన సమ్మయ్య, అజ్మీర డాకు నాయక్, ఎర్రం సతీష్ కుమార్, సర్వేశ్వరరావు, ముబీన్ అహ్మద్ బేగ్, శామంతుల శ్యామ్, మధు, జల్డి రమేష్, ఫోటోగ్రాఫర్ రంజిత్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఏ ఎస్ పి బదిలి!



పరకాల జూన్ 5 (వుదయం ప్రతినిధి): పరకాల ఏ యస్ పి, జె.అనంత రామ్ నాయక్ పరకాల సబ్ డివిజన్ నుండి మంచిర్యాల జిల్లాకు బదిలీ.గత మూడు సంవత్సరాలు పరకాల ప్రజలకు అందు బాటులో ఉంటూ అమోఘమైన సేవలు అందించినారు. ప్రజల వద్దకే తపాలా సేవలు, మినీ ఏటీఎం ఉపయోగం,ఉపాధి హామీ డబ్బుల పంపిణీలోనూ, చేయూత పెన్షన్ పంపిణీ లోనూ,ఆధార్ సేవలోను,శ్రీసాదీ అకౌంట్స్ ,రూపాదీ , అకౌంట్స్ ఓపెనింగ్ లోనూ, ప్రతి ఒక్కరికి పోస్టల్ అకౌంట్ ఉండేలా ప్రతి గ్రామాల్లో మీటింగ్,సభలు,సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రతి కుటుంబాన్ని తపాలా సేవలో భాగంగా మార్చడం అతను చేసిన గొప్ప పని అని చాలా మంది ప్రజలు కొనియాడారు. ఇన్సూరెన్స్ చేయించడం ,GAG పాలసీస్ చేయించి చాలా కుటుంబాలను ఆపద జరిగినప్పుడు సహాయమందించడం జరిగింది. ప్రతి ఇంటికి చిన్న మొత్తాల ఖాతా తెరిపించి పేద ప్రజలకు పొదుపు పట్ల అవగాహన కల్పించడం జరిగింది. నాయక్ ఏ ఎస్ పి పరకాల నుండి బదిలీ పై మంచిర్యాల కు వెళ్లడం చాలా బాధగా ఉందన్నారు.

# కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు.



పరకాల జులై 5 (వుదయం ప్రతినిధి): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరకాల జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, చైర్మన్ జి సాయి శరత్ మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి శ్రీవల్లి శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ సాయి శరత్ మాట్లాడుతూ, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, వాటిని కాపాడుకుంటే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పరకాల బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుకట్ల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ, పెద్ద బోయిన వేణు,

వైస్ ప్రెసిడెంట్, బందెల స్వామి, పి వెంకటరమణ, జాయింట్ సెక్రెటరీ, జి రాఘవేంద్ర శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఏజీపీ, లక్కం శంకర్, ట్రెజరర్, రాహుల్ విక్రం, సీనియర్ ఈసీ మెంబర్, వి చంద్రమౌళి, ఎక్స్యూటివ్ మెంబర్స్, ఎన్ పవన్, మరియు సీనియర్ న్యాయవాదులు, పున్నం రాజిరెడ్డి, వంటేరు రాజమౌళి, జి జగదీశ్వర్, పి నెహ్రూ నాయక్, ఎం శ్రావణ్ కుమార్, జి నరేష్ రెడ్డి, తోట పరమేశ్వర్, మెరుగు శ్రీనివాస్, డి రమేష్, పవన్, టి సురేష్, పి రాజేందర్, ఎన్ పవన్, చంద్రమోహన్, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యానికేతన్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



హసన్ పర్తి జూన్5 (వుదయం ప్రతినిధి): ప్రపంచ పర్యావరణ దినోత్సవము జూన్5 సందర్భంగా 66 వ డివిజన్ లోని సుజాత విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ 1973 వ సంవత్సరం నుండి ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించారనీ, ప్రకృతి ప్రసాదితమైన వనరులను మానవుడు విచ్చలవిడిగా వినియోగిస్తూ ప్రకృతి విధ్వంసం చేస్తున్న సందర్భంగా, మానవ జీవనం మనుగడే కాకుండా భూమి పై ఉండే సకల ప్రాణులకు ముప్పు ఏర్పడి జీవ వైవిధ్యము దెబ్బతిని ప్రమాదకర పరిస్థితిలో జీవించడం జరుగుతున్నదని, ముఖ్యంగా విచ్చల విడిగా ప్లాస్టిక్ వినియోగం వలన ప్రతి సంవత్సరము 24% మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరము నిత్య జీవితంలో ప్లాస్టిక్ ను వినియోగించ రాదు అనే నినాదంతో పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించామని, తమ పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు మొక్కలు నాటడం, నీటి సంరక్షణ ఇంధన వినియోగము చెరువుల సంరక్షణకు మట్టి వినాయక విగ్రహముల తయారీ ఉచిత పంపిణీ చేస్తున్నామని, జాతీయ రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులను పొందడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరము ప్లాస్టిక్ వినియోగాన్ని పెళ్లిళ్లు, శుభకార్యములలో వినియోగించకుండా ఉండడం కోసం మన పాఠశాలలో స్టీల్ బ్యాంకు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా మన రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుటకు స్టీల్ బ్యాంకులను గ్రామపంచాయతీ స్థాయిలో ఏర్పాటు చేయాలని, చేస్తుందని ఆశిస్తూ ఇక ముందు కూడా ప్లాస్టిక్ నిషేదించి, తద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్, పి వెంకటేశ్వర్లు, ఈ ప్రవీణ్, సిహెచ్ సంధ్య, వై అరుణ, జి సంధ్య, సరిత, సిహెచ్ సుచిత్ర, కే. లావణ్య, జీ దేవిక, భవాని, సుధారాణి, ప్రవళిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి వినియోగంపై కఠిన నిఘ

## జిల్లా ఎస్పీ శబరీష్





మహబూబాబాద్ జిల్లా మే 5వుదయం జిల్లా ప్రతినిధిగంజాయి సేవించే అనుమానిత ప్రాంతాల్లో అర్ధరాత్రి ప్రత్యేక తనిఖీలుబహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 25 మందిపై కేసులు నమోదుజిల్లాలో గంజాయి వినియోగంపై కఠిన నిఘామహబూబాబాద్ జిల్లాలో గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు ఆధ్వర్యంలో టౌన్ సీఐ రఘుపతి రెడ్డి, రూరల్ సీఐ అంజలి, 7 మంది ఎస్ఐలు, 40 మంది పోలీసు సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు అర్ధరాత్రి వేళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని నిర్మానుష్య ప్రదేశాలు, ఖాళీ మైదానాలు, చెట్ల పొదలు, రైల్వే ట్రాక్ పరిసరాలు, పార్కులు, విద్యాసంస్థల సమీప ప్రాంతాలు, యువకులు గుమిగూడే ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి గంజాయి వినియోగంపై ఆరా తీశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న 25 మందిపై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. అనుమానాస్పద 15 మంది వ్యక్తులకు గంజాయి టెస్టింగ్ కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో రిజల్ట్ నెగెటివ్ వచ్చినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, గంజాయి విక్రయదారులు, సరఫరాదారులు, వినియోగదారులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును దెబ్బతీసే సామాజిక దురాచారమని, జిల్లాను పూర్తిగా గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందన్నారు. గంజాయి విక్రయాలు, రవాణా, నిల్వ లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు, అలాగే గంజాయి అలవాటుతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులు జిల్లా పోలీసు హెల్ప్‌లైన్ 8712656999కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్ కూరాకుల గోపికి డబ్ల్యూజేఐ, టీజేఏ నేతల నివాళి



ఖమ్మం వుదయం బ్యూరో ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనంసాక్షి దిన పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో ఇంఛార్జి కూరకుల గోపీకి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోషియేషన్ (టీజేఏ)నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం రఘునాథ పాలెం మండలంలోని గోపి స్వగ్రామం పాపట పల్లి వెళ్ళిన డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వర రావు, (ఎన్.ఎస్.రావు) ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్, టీజేఏ జిల్లా అధ్యక్షులు నాగ స్వామి, డబ్ల్యూజేఐ ఖమ్మం అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా నాయకులు కట్టేకోల చిన నరసయ్య, మోడెపల్లి కిరణ్, గోగుల నారాయణ రావు, జాబిశెట్టి కుటుంబ రావు, ఏనిగండ్ల శ్రీనివాస రావు, బొడ్డుపల్లి రవీందర్, గోపి మిత్రుడు పసుపులేటి ఉపేందర్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించారు. గోపి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ల నేతలు గోపీతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



పొట్లపల్లి:(వుదయం ప్రతినిధి జూన్: 5)పినపాక మండలం పొట్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డిగూడెం గ్రామానికి చెందిన సింగవరపు హైమావతి భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ మద్దెల సమ్మయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు పరామర్శించి అండగా నిలిచారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పెద్దకర్మల నిర్వహణ కోసం బాధిత కుటుంబానికి నగదు సహాయం, బియ్యం అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొట్లపల్లి ఉపసర్పంచ్ కోరిపెల్లి రవీందర్, మాజీ సర్పంచ్ తోలేం కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల గుట్టయ్య, బడే కృష్ణ, బజ్జెంకి రామయ్య, ఎస్కే మాధర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల గోదామును అఖిలపక్ష ప్రతినిధులతో కలిసి పరిశీలించిన కలెక్టర్

నల్గొండ (వుదయం ప్రతినిధి జూన్: 5) జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ శుక్రవారం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) భద్రపరిచిన గోదామును పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న గోదామును అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిపించి, అందులో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను పరిశీలించారు. యంత్రాల భద్రత, నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు, వీవీ ప్యాట్ యంత్రాలను పరిశీలించే ప్రక్రియలో భాగంగానే ఈ తనిఖీ నిర్వహించినట్లు ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్ నాయక్, బీఆర్ఎస్ ప్రతినిధి పిచ్చయ్య, సీపీఎం ప్రతినిధి నర్సిరెడ్డి, టీడీపీ ప్రతినిధి ఏ. రవి, ఎంసీపీఏ ప్రతినిధి ఎండీ రఫీ, బీఎస్పీ ప్రతినిధి యాదగిరి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు





మణుగూరు: (వుదయం ప్రతినిధి జూన్:5) గిరిజన సంక్షేమం, అభివృద్ధి మరియు సుపరిపాలనలో విశేష కృషి చేసి కేంద్ర ప్రభుత్వం నుండి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రాజెక్టు అధికారి అవార్డును అందుకున్న భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుఘనంగా సన్మానించారు.

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక అవార్డును అందుకుని తిరిగి వచ్చిన రాహుల్ ని ఐటీడీఏ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం ప్రత్యేకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధి, విద్య, ఉపాధి, జీవనోపాధి మెరుగుదల కోసం ఐటీడీఏ పీవో రాహుల్ చేపట్టిన కార్యక్రమాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం గర్వకారణమన్నారు. భద్రాచలం ఐటీడీఏకు జాతీయ స్థాయిలో ఈ అవార్డు రావడం ఏజెన్సీ ప్రాంత ప్రజలందరికీ గౌరవప్రదమైన విషయమని పేర్కొన్నారు.

గిరిజన సంస్కృతి పరిరక్షణకు గిరిజన మ్యూజియం ఏర్పాటు, భద్రగిరి మార్ట్ ద్వారా గిరిజన మహిళలు, రైతులకు మార్కెటింగ్ అవకాశాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు, గిరిజన గోత్రాల చరిత్ర సేకరణ, క్రీడల ప్రోత్సాహం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు వంటి కార్యక్రమాలు ఈ అవార్డుకు ప్రధాన కారణమయ్యాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొనియాడారు.

అనంతరం పీవో రాహుల్ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం కోసం తాము చేస్తున్న కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో అవార్డు ప్రదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఉప సర్పంచ్ గుండె వెంకన్న, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, లక్ష్మీపురం మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఐటీడీఏ అధికారులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పరకాలలో బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-2026 పై శిక్షణ..



పరకాల, జూన్ 5: (వుదయం ప్రతినిధి) పరకాల రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధించి బీఎల్ఓ సూపర్వైజర్లు, బీఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు పరకాల పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. ఈ సమావేశానికి 104-పరకాల శాసనసభ నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఆజుఇూ) మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు, తహసీల్దార్లు శ్రీమతి టి. విజయలక్ష్మి (పరకాల), శ్రీమతి పి. రాణి నడిగూడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ రాంబాబు హెచ్ఎం బీఎల్ఓ సూపర్వైజర్లు, బీఎల్ఓలకు ఎస్ఐఆర్-2026 కార్యక్రమానికి సంబంధించిన కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలను సక్రమంగా నమోదు చేసే విధానాన్ని వివరించారు. డిక్లరేషన్ ఫారం నింపే విధానంపై సవివరంగా అవగాహన కల్పించారు. ఓటరు జాబితా పరిశుద్ధత, ఖచ్చితత్వం కోసం పాటించాల్సిన విధి విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. భద్రయ్య (సీనియర్ అసిస్టెంట్ -- ఎన్నికల విభాగం), పి. దామోదర్ (ఎంఆర్ఐ)తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 5 (వుదయం ప్రతినిధి)అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ వి. కే. సి. ఏం ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు మొక్కల పెంపకం అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్ తదితరులు కలెక్టర్‌తో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యంతో నేర్చుకుంటే అన్ని రంగాల్లో రాణించవచ్చు : మల్లు లక్ష్మి

నల్గొండ (వుదయం ప్రతినిధి జూన్: 5)ఆత్మస్థైర్యంతో తగిన సమయంలో ప్రతి అంశాన్ని నేర్చుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలరని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం నాడు నల్గొండలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నప్పటికీ లింగ వివక్ష ఇంకా కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు సమయాన్ని వృథా చేయకుండా లక్ష్య సాధన కోసం కృషి చేయాలని సూచించారు. చిన్న అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటే అనుకున్న గమ్యాన్ని చేరుకోవచ్చన్నారు. ప్రభుత్వాలు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని మహిళలు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించినప్పుడే అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, విద్యార్థులు కంప్యూటర్ విద్యను అభ్యసించాలని సూచించారు. టైలరింగ్, బ్యూటీషియన్, ఇతర నైపుణ్య ఆధారిత శిక్షణలను నేర్చుకోవడం ద్వారా యువతులు, మహిళలు కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడవచ్చని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వహణ కార్యదర్శి పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థలతో పాటు చట్టసభల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాలను కోరారు. సమాజంలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, ఆత్మహత్యలు పెరుగుతున్న నేపథ్యంలో మహిళల సాధికారతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు, ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. సుగర్, బీపీ, మూర్ఛ, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతి నెల మూడో ఆదివారం ఉచిత మందులు అందజేస్తున్నామని చెప్పారు. గ్రంథాలయాన్ని కంప్యూటర్లతో కూడిన డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే ఎంఏ అర్థశాస్త్రం పీజీ ప్రవేశ పరీక్షలకు ఆన్‌లైన్ కోచింగ్, గ్రూప్-2, బ్యాంక్ పీవో, డీఎస్సీ అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులు, నిరుద్యోగ యువతకు సేవ చేయడమే తమ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఫ్యాకల్టీ పి. శంకర్, ఐద్వా నాయకురాళ్లు ఎం. ప్రభావతి, సరోజ, అనురాధ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుతేనే భవిష్యత్తు భద్రం

## మానవాళి మనుగడ కోసం మొక్కలు పెంచాలి



చర్ల జూన్ 05.06.2026(వుదయం ప్రతినిధి) జూన్ 5 వ తేదీన అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పర్యావరణ సమతుల్యత కాపాడేందుకు మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు . ప్రతీ ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైన నాటి దాని సంరక్షణ భాద్యత అలవాటు చేసుకోవాలని పుట్టిన రోజులు, పెళ్లి రోజుల్లో కుటుంబ సభ్యులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం చేయడం అలవాటుగా పెట్టుకోవాలని తెలిపారు. సివికె రావు 98 వ జయంతి సందర్భంగా గ్రీన్ భద్రాద్రి ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో



రైస్ పేట సివికె రావు ఇంటి వద్ద ప్రముఖ రంగస్థల టివి, సినిమా నటులు ఉప్పలూరి

. సుబ్బరాయశర్మ, గోపరాజు. రమణ, సివికె కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సివికె గుర్తుగా రెండు మొక్కలు నాటడం జరిగింది . మానవాళి మనుగడ కోసం మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత చేపట్టాలని దేవరపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం సుజాత అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా చర్ల మండలం దేవరపల్లి గ్రామంలో ఐ టి సి ఎం ఎస్ కె బంగారు భవిష్యత్తు వారి సహకారంతో మైరాడ సంస్థ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ సుజాత ఫారెస్ట్ అధికారులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులతో కలిసి గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ మొక్కలు లేకపోతే జీవనం ఉండదని తెలిపారు. కాలుష్యాన్ని నివారించడానికి మొక్కలు నాటే కార్యక్రమం చాలా మంచిదని, ఇష్టానుసారంగా చెట్లను నరికి వేయడం వల్ల వాతావరణంలో విపరీత పరిస్థితులు ఏర్పడుతున్నాయని

ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న వృక్షాలను సంరక్షించుకుంటూ ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రియదర్శిని,అటవీ శాఖ బీట్ అధికారులు రమేష్, శ్రీలత,రమావతి, నాగేశ్వరరావు, మైరాడ సంస్థ సోషల్ మొబిలైజర్లు నవీన్,నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ జ్యోతి,హెల్త్ వర్కర్ చిడెం రాధ,ఆదివాసీ నాయకులు తెల్లం కన్నయ్య,లక్ష్మణ,చినబాబు,విజయబాబు తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీ వద్దిరాజు బీఎస్ఎన్ఎల్ సేవలు జనబాహుళ్యానికి అందుబాటులో ఉండేలా మరింత విస్తృతపర్చాలి

ఖమ్మం వుదయం బ్యూరో జూన్ 5

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలు జనబాహుళ్యానికి అందుబాటులో ఉండేలా మరింత విస్తృతపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా సలహా సంఘం గురువారం ఖమ్మంలో సమావేశమైంది. ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, అభివృద్ధి చెందిన దేశాలలో రోజురోజుకు చోటుచేసుకుంటున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బీఎస్ఎన్ఎల్ అందిపుచ్చుకుంటూ ప్రైవేట్ టెలికం కంపెనీలకు ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల గ్రామాలు, పల్లెలు, తండాలు, గూడంలకు కూడా బీఎస్ఎన్ఎల్ సేవలను విస్తరించేందుకు చర్యలు చేపట్టవలసిందిగా ఎంపీ రవిచంద్ర అధికారులను కోరారు. మరింత నాణ్యత ప్రమాణాలతో కూడిన సేవలతో పాటు 5జీ సేవలు కూడా వినియోగదారులందరికి అందుబాటులోకి వచ్చేలా మరిన్ని టవర్స్ ఏర్పాటుకు అవసరమైన అనుమతుల మంజూరు చేయాల్సిందిగా పార్లమెంటులో ప్రస్తావించడం ద్వారా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తానని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈ సమావేశానికి హాజరయ్యేందుకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రకు బీఎస్ఎన్ఎల్ నల్లగొండ బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పీ.వెంకటేశం పుష్పగుచ్ఛమిచ్చి స్వాగతం పలికారు, శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు.

## యువతకు ఆదర్శం సుధీర్, రజని దంపతులు..



ఇల్లందు, మే 5,(వుదయం) ఇల్లందు మండలం రేపల్లెవాడ గ్రామపంచాయతీ పరిధిలో సుధీర్ –రజనీ దంపతులు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం తమ కుమార్తె తో ఇప్పటి వరకు 60 మొక్కలు నాటి ప్రకృతిపై ప్రేమను చాటారు అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ఈ కార్యక్రమంలో రేపల్లెవాడ సర్పంచ్ శారదా బాలాజీ, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి



**మొక్కలను నాటడమే కాదు.. సంరక్షించడం కూడా బాధ్యత: మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**

కోదాడ, జూన్ 5(వుదయం)

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై డివైడర్ల మధ్య నాటిన మొక్కల సంరక్షణ కోసం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వయంగా మొక్కలకు పాదులు చేసి, ఎరువులు వేసి, నీరు పోసి సంరక్షణ చర్యల్లో పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, సిబ్బంది కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ, మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని వృక్షాలుగా ఎదిగే వరకు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పచ్చని చెట్లతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొంటూ, ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, డీఈ సాయి లక్ష్మి, కౌన్సిలర్లు ఎలమందల నరసయ్య, గంధం పాండు, మాజీ కౌన్సిలర్ కాజా మొయినుద్దీన్, కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మైలారిశెట్టి భాస్కర్, ధనమూర్తి, క్షత్రయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం కోర్టు ఆవరణలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

### మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు న్యాయవాదుల సంకల్పం



భద్రాచలం, జూన్ 5, వుదయం ప్రతినిధి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం కోర్టు ఆవరణలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ శివనాయక్ గారు, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ శ్రీమతి దుర్గా భవాని గారు ముఖ్య అతిథులుగా హాజరై కోర్టు ప్రాంగణంలో పలు రకాల మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా భావించి కనీసం ఒక్క మొక్క అయినా నాటి దానిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు మనకు ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతి వైపరీత్యాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పులు ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయని, ఈ పరిస్థితులను అధిగమించడానికి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం అత్యవసరమని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ప్రతి వ్యక్తి తన పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం లేదా ఇతర ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటి వాటిని పెంచే అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రటరీ తాతా లలిత, లేడీస్ రిప్రజెంటేటివ్ ఎం. తరుణి, సీనియర్ న్యాయవాదులు పేరాల నాగరాజు, బండారు అరుణ్ చంద్ర్, పామరాజు తిరుమలరావు, రామ తిరుపతి, దాట్ల సంధ్య, కొత్తపల్లి రాంబాబు, విజ్జగిరి రవితేజ తదితరులు పాల్గొన్నారు. వారు కోర్టు ఆవరణలో వివిధ రకాల నీడనిచ్చే, ఫలదాయక మరియు ఔషధ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో న్యాయవాదుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వెల్లడించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా సమాజానికి ఆరోగ్యకరమైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. కోర్టు సిబ్బంది కూడా కార్యక్రమంలో చురుకుగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్లుగా పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ మొక్కల నాటే కార్యక్రమం కోర్టు ఆవరణకు మరింత పచ్చదనాన్ని తీసుకురావడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై సమాజానికి ఒక స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించింది. స్థానిక ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు పర్యావరణ ప్రాధాన్యతను తెలియజేస్తాయని అభిప్రాయపడ్డారు.

# జర్నలిస్టు పిల్లలకు ప్రవేట్ పాఠశాలలో ఫీజు రాయితి ఇవ్వాలి

### టీ యూ డబ్ల్యూ జే ఐజేయు ఆధ్వర్యంలో డి ఈ ఓ కు వినతి పత్రం అందజేత



నల్లగొండ టౌన్ వుదయం జూన్ 05 నల్గొండ జిల్లాలో వివిధ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజుల్లో రాయితీ ఇవ్వాలని టి యు డబ్ల్యూ జె ఐ జె యూ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా విద్యాశాఖఅధికారి సుశీందర్రావు రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రింట్ ఎ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేయుచున్న జర్నలిస్టు పిల్లలు వివిధ ప్రవేట్ పాఠశాలలో చదువుతున్నారని అన్నారు. ప్రవేటు పాఠశాలలో వేలాది రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉండటంతో ఆ ఫీజులను చెల్లించలేక చాలా ఇబ్బందులు పడుచున్నారు. పాఠశాల మేనేజ్మెంటు వారు ఫీజులు చెల్లించాలని వత్తిడి చేయడంతో కొందరు విద్యార్థిని విద్యార్థులు ఫీజులు చెల్లించలేక మధ్యలోనే విద్యను నిలుపుదల చేయుచున్నారు. జర్నలిస్టు కుటుంబంలోని ఒకరికి పూర్తి రాయితిని, ఇంకొకరికి 50%, మరొకరి 30% రాయితీని ఇతర జిల్లాలో కల్పించడం జరుగుచున్నది. కావున మన నల్లగొండ జిల్లాలోని జర్నలిస్టు పిల్లలకు 75% ఫీజు రాయితీని కల్పించగలరని అదేవిధంగా వెంటనే తగిన ఉత్తర్వులు జారీ చేయగలరని కోరుచున్నాము. వినతి పత్రం అందజేసిన వాళ్ళు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు పరమేష్ , సంఘం నాయకులు మాదరి యాదగిరి, ఎర్రెడ్ల చంద్రశేఖర్ రెడ్డి, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్బోజు మదనాచారి, ఉపాధ్యక్షులు గంగాధర వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు వంగాల శ్రీనివాసరెడ్డి ,ఎండి సయ్యద్ , పిట్టల రామకృష్ణ , ,దశరథ ఉయ్యాల లింగయ్య డిఎస్ యాదవ్,
దొటి శ్రీనివాస్, సోమచంద్రశేఖర్ , పి అశోక్ కుమార్ ,వుర రమేష్ , ఎస్ రాంప్రసాద్ , టి శంకర్ పాల్గొన్నారు

# కన్నతల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్క నాటాలి

**ఖమ్మం జిల్లాలో 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమం.**

**పిలుపునిచ్చిన బీజేపీ నేత రంగారాజు రుక్మారావు**



ఖమ్మం, వుదయం బ్యూరో జూన్ 5.

ప్రతి ఒక్కరూ తమ కన్నతల్లి పేరుతో ఒక మొక్కను నాటి, ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగారాజు రుక్మారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం జిల్లాలోని ఎదలాపురం మున్సిపాలిటీ, వైరా మున్సిపాలిటీల పరిధిలోని పలు ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో కలిసి నేతలు, కార్యకర్తలు ఉత్సాహంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రంగారాజు రుక్మారావు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు "ఏక్ పేడ్ మా కే నామ్" అనే ఒక అద్భుతమైన పిలుపునిచ్చారని, దీనిని ఒక సామాజిక బాధ్యతగా స్వీకరించి ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో, ప్రతి కుటుంబం తమ తల్లి పేరుతో కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించేలా ఇదొక ప్రజా ఉద్యమంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో 2014 నుంచే పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే దేశవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించేలా అనేక కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా సుమారు 260 కోట్లకు పైగా మొక్కలు నాటడం ద్వారా భారతదేశాన్ని హరితమయం చేస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కేంద్రం గొప్ప కృషి చేస్తోందని కొనియాడారు.

ప్రకృతిని కాపాడుకోవడం, వాతావరణ సమతుల్యతను పరిరక్షించడం ద్వారా మాత్రమే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించగలమని, ఇది మనందరి కనీస బాధ్యతని రుక్మారావు స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజలందరూ "ఏక్ పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ప్రతి ఇంట్లో తల్లి పేరుతో ఒక మొక్కను నాటి పచ్చని తెలంగాణ నిర్మాణానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్ నాయక్, జిల్లా కో–కన్వీనర్ శ్రీరామనేని మణి, చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి సాయి, వేల్పుల సుధాకర్, ఆర్వీఎస్ యాదవ్, కోటమర్తి సుదర్శన్, సత్తి నాగరాజు, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలి

### టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

ఖమ్మం వుదయం బ్యూరో జూన్ 5ఇంచార్జ్ డిపిఆర్ఓ కు జర్నలిస్టుల బృందం వినతి ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే అక్రిడేషన్ కార్డులు అందివ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం కలెక్టరేట్లోని డి పి ఆర్ ఓ కార్యాలయంలో ఇన్చార్జి డి పి ఆర్ ఓ ఆయుబ్ ఖాన్ ను టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జర్నలిస్టుల బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే ( టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ... గత అనేక సంవత్సరాలుగా జర్నలిజం రంగాన్ని నమ్ముకుని వర్కింగ్ జర్నలిస్టులుగా పనిచేస్తున్నారని, ప్రధానంగా చిన్న, మధ్య తరగతి పత్రికలకు సంబంధించిన జర్నలిస్టులకు ప్రధాన పత్రికలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటుగా అందరికీ ఒకేసారి అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. తప్పుడు ఫిర్యాదులు చేసే వారి పట్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్న, మధ్య తరగతి, డెస్క్, ఎలక్ట్రానిక్ మీడియా, కేబుల్, శాటిలైట్ వివిధ విభాగాలలో పనిచేస్తున్న అర్హత కలిగిన జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్ కార్డులు సకాలంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ కమిటీ మెజార్టీ సభ్యుల తీర్మానం మేరకు తక్షణమే అక్రిడేషన్ కార్డులు ఒకేసారి విడుదల చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరపు కోటేశ్వరరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి ఉపాధ్యక్షులు, ముత్యాల కోటేశ్వరరావు, పానకాలరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను, ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ సెక్రెటరీ ఎస్. వెంకటేశ్వర రెడ్డి,
సహాయ మూల జీవన్ రెడ్డి, మురళి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, సంతోష్, యాదగిరి, నాగశేఖర్ ,రవీందర్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్ , పాశం వెంకటేశ్వర్లు, కళ్యాణ్ , సాయి, లింగయ్య, గౌరీ శంకర్ ,రాంబాబు, శ్రీనివాస్, సీతారాములు, సంజీవరెడ్డి, నరసయ్య, రామ్ ఎస్ వి రెడ్డి, రవి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన అన్నగారిన ప్రజలకు భూమి పంపిణీ చేసిన మహా గొప్ప వ్యక్తి రావి నారాయణరెడ్డి??



యాదాద్రి భువనగిరి జిల్లా వేం 5,(వుదయం)ఈరోజు అనగా తేదీ 5 జూన్ జూన్ 2026 రోజున బోనగిరి మండలం తన సొంతం గ్రామమైన బొల్లెపల్లి లోగల కాంస్య విగ్రహానికి తన జయంతి సందర్భంగా పూలమాలతో నివాళులు అర్పించి మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ చిలుక మారి గణేష్ మాదిగ మరియు కొండాపురం శ్రీనివాస్ మాదిగ మండల కన్వీనర్లు గార్లు మాట్లాడుతూ తన పోరాటంలో భాగంగా మా చిన్నతనం నుండి చరిత్ర చూస్తున్న సందర్భంగా తను చేసిన గొప్ప తనాలు లో భాగంగా దళిత బహుజన అణగారిన కులాల వారికి భూ పంపిణీ చేసి వారు ఆదర్శంగా నిలిచినారు తన పదవులకు స్వచ్ఛందంగా విరమము చేసుకొని పేద ప్రజల తోటి జీవితం గడిపిన మహా వ్యక్తి నారాయణ రెడ్డి గారు తన స్ఫూర్తి ఆధారంగానే ఎమ్మార్పీఎస్ ఉద్యమం లో పోరాటం చేసి వారికి ఉన్న డిమాండ్లను హక్కులు సాధించుకున్న నేపథ్యంలో వారు చూపినటువంటి మార్గంలోని ఎమ్మార్పీఎస్ ఉద్యమం జరిగింది, వారు బోనగిరి ప్రాంతం నివాసులు మరియు ఎమ్మార్పీఎస్ ఉద్యమం తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమించడంలో భువనగిరి గడ్డ నిలిచింది ఈ కార్యక్రమంలో దళిత అణగారి ప్రజలు పాల్గొన్నారు,
సామాజిక ఉద్యమ నమస్కారాలతో ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుల ఫోరం మండల శాఖ కొండాపురం శ్రీనివాస్ మాదిగ, ఎవశ్రీశ్రీ,9848368427

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన జడ్జి బి, భవాని



దమ్మపేట జూన్ 5 (వుదయం ప్రతినిధి ): దమ్మపేట కోర్టులో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణంలో దమ్మపేట జడ్జి గారైన శ్రీ బొమ్మతి భవాని ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. మొక్కల వల్ల మానవాళికి ఎంతో మేలు జరుగుతుంది అలాగే ఆక్సిజన్ ఇవ్వడంలో మొక్కలు ఎక్కువగా నాటాలని, ప్రతివారు పర్యావరణ పరిరక్షణకై కృషి చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడైన గొంది మురళీమోహన్, న్యాయవాదులుమారం సతీష్ కుమార్, నల్లపు ఉదయ్ కుమార్, కాలం సంధ్యారాణి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, టీ అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది....

**సబ్ జడ్జి కే. సురేష్**




కోదాడ, జూన్ 5(వుదయం) ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. సబ్ జడ్జి కే. సురేష్, న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి కే. సురేష్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, కలుషితం కాని నీటిని అందించాలంటే మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కే. భవ్య, ఫస్ట్ ఏడీఎం జడ్జి మహమ్మద్ ఉమర్, సెకండ్ ఏడీఎం జడ్జి జాకియా సుల్తానా, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కళాతపస్వి సివీకె రావు 98 వ జన్మదిన వేడుకలు

చర్ల , జూన్ 5(వుదయం) కళాతపస్వి సివికె రావు 98వ జన్మదిన వేడుకలలో భాగంగా నేను......నా ప్రాంతం అంటూ ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని ఇదివరకు శ్వాసించిన రాజకీయ,సామాజిక,కళారంగ ప్రముఖుడు సంస్మరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రముఖులు,సివికె రావు శిష్యులు,కుటుంబ సభ్యులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఏజన్సీ కళాతపస్వి సివికె రావు నడచిన బాట కళా పూదోట అని నాటక రంగానికి ఆయన చేసిన సేవ వెలకట్టలేనివి అని కొనియాడారు. అలాంటి మహావ్యక్తిని స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. సివికె రావు తనయులు వెంకట రమణ,సివి సివి సతీష్ లు తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ఒకరు కళా రంగానికి,మరొకరు సేవారంగానికి సేవచేయడం అభినందనీయమని అన్నారు. సివికె రావు వెంకటాద్రి చేసిన ఉత్సవాలను ఆధర్శం గా తీసుకుని తండ్రి కి తనయులు చేస్తున్న ఈ లాంటి కార్యక్రమాలను ప్రముఖులు అభినందించారు ఈ రోజుల్లో తల్లిదండ్రుల ఆస్తులకోసం గొడవలు పడుతున్న పరిస్థితి ఉన్న ఈ తరుణంలో వీళ్లు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలకు ఫిదా అవుతున్న వక్తలు . ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త ఎన్ సి హెచ్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన సభలోనే ప్రముఖ కవి సినీ గీత రచయిత దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతిని నిర్వహించి కవిత్వానుశీలనం జరిపారు. దాశరథి కవిత్వం పై తెలుగు భాష,కళారంగ ప్రముఖులు ఉపన్యాసాలు ఇచ్చారు. తెలంగాణ ఉద్యమ చరిత్రపై దాశరథి రాసిన యాత్రాస్మృతి గురించి డిగ్రీ కళాశాల తెలుగు భాష అధ్యాపకురాలు కపిల భారతి మాట్లాడారు. శాంతికి యుద్ధానికి ఈ మధ్య జరిగిన సంఘర్షణే యాత్ర స్మృతి అని అన్నారు. తను మనసు బాగోలేని సమయంలో యాత్ర స్మృతి చదవడం ఒక అలవాటు అయిపోయిందని, తనతో పాటుగా ఎప్పుడు యాత్రా స్మృతి పుస్తకం ఉంటుంది తెలిపారు. నిజాం విముక్త తెలంగాణ కోసం జరిగిన ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. మరొక తెలుగు భాషా పండితుడు మధిరకు చెందిన నిభానుపూడి. సుబ్బరాజు సివికే రావు కి నివాళులు అర్పించి అనంతరం దాశరథి రచనల గురించి మాట్లాడుతూ ఆయన నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ వీణను తన రచనలకు ప్రతీకాత్మకంగా తీసుకున్నారని, ఆకాశంలో మబ్బుకి భూమి మీద మొగలి పువ్వుకి ముడిపెట్టే కవితాత్మకత దాశరధికే చెల్లిందన్నారు. అలాంటి మహనీయులను స్మరించుకోవడం సంస్కారమని అన్నారు. సివికె రావుకి పలువురు కళారంగ శిష్యులు ఆయనకు తమ మాటలతో పాటలతో ఘన నివాళులు అర్పించారు. సాయంత్రం శ్రీ సివికె రావు స్మారక రాష్ట్రస్థాయి రంగస్థల పురస్కార ప్రదానంతో పాటు బివి క్రియేషన్స్ కాకినాడ వారిచే కన్నీటికి విలువెంత అనే నాటిక,సుమిత్ర యూత్ అసోసియేషన్,మధిర వారిచే పద్యనాటక ప్రాభవం ఏకపాత్రల ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ,అమ్మిన. శ్రీనివాసరావు తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరునగరి జ్యోత్స్న,చింతూరి. వెంకట్రావు, తడికల. లాలయ్య,కొవ్వూరి వెంకట్రావు,బత్తుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు,రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం ఉపాధ్యాయ బృందం, గురుదేవ్ ప్రధానోపాధ్యాయులు, సివికె రావు సన్నిహితులు పాల్గొన్నారు.

# కలుషిత నీటితో గ్రామాల దాహార్తి

**ఏడాదిగా శుభ్రం కాని తాగునీటి సంపులు**
**కప్పలు, ఎలుకలు, విషపురుగులతో నిండిన నిల్వ ట్యాంకులు**
**దుర్వాసన వెదజల్లుతున్న నీటిని తాగుతున్న ప్రజలు**
**వర్షా కాలం నేపథ్యంలో అంటువ్యాధుల భయం**
**పట్టించుకోని అధికారులు.. ఆందోళనలో గ్రామస్తులు**



గట్టు, జూన్ 05 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం లోని చిన్నోనిపల్లి, అంతంప ల్లి, ఈడుగోని పల్లి సహా పలు గ్రామాల్లో తాగునీటి సరఫ రా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు అందిస్తు న్న తాగునీటి నిల్వ సంపులు నెలలు కాదు.. ఏకంగా ఏడాది కిపైగా శుభ్ర పరచకపోవడంతో వాటిలో కలుషిత నీరు నిల్వ ఉండి ప్రజల ఆరోగ్యా నికి ముప్పుగా మారిందని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో తాగునీటి అవసరాల కోసం భూమిలో ఎనిమిది నుంచి తొమ్మిది అడు గుల లోతులో గుంతలు తవ్వి, వాటిపై సుమారు ఐదు అడుగుల ఎత్తుతో సంపు లను నిర్మించారు. ఈ సంపుల్లో నిల్వ చేసిన నీటినే పైపులైన్ల ద్వారా గ్రామ ప్రజలకు సరఫరా చేస్తు న్నారు. అయితే సంపుల నిర్వహణ పూర్తిగా గాలికొదిలేయడంతో వాటిలో విషపురుగులు, కప్పలు, ఎలుకలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, కాగితాలు పేరుకుపోయి నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో నీరు పచ్చని రంగులోకి మారి దుర్వాసన వెదజల్లుతోందని, అయినప్పటికీ అదే నీటి ని తాగాల్సిన దుస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు. సంపులను చివరిసారిగా ఎప్పుడు శుభ్రం చేశారో కూడా తెలియని పరిస్థితి ఉందని, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లడం, క్రిమి సంహారక మందులు వేయడం వంటి చర్యలు కూడా చేపట్టడం లేదని ఆరో పిస్తున్నారు.వర్షాకాలం.. పెరుగుతున్న ఆందోళనఇప్పటికే వర్షాకాలం ప్రారం భమవుతున్న నేపథ్యంలో కలుషిత నీటి వల్ల టైఫాయిడ్, డయేరియా, వైరల్ జ్వరాలు, ఇతర నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే ప్రమా దం ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చే స్తున్నారు. మరోవైపు గ్రామాల్లో దోమల నివారణ కోసం ఫాగింగ్ లేదా స్ప్రేయిం గ్ కార్యక్రమాలు కూడా నిర్వహిం చడం లేదని చెబుతున్నారు. దీంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తాగడానికే కాదు.. స్నానానికీ భయమేకలుషిత నీటి పరి స్థితి కారణంగా ఆ నీటిని తాగడానికే కాకుండా స్నానం చేయడానికి కూడా ప్రజలు వెనుకాడుతున్నారని గ్రామస్తు లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడా ల్సిన అధికారులు సమస్యను పట్టించు కోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి తాగునీటి సంపులను పూర్తిస్థాయిలో శుభ్రపరచ డంతో పాటు బ్లీచింగ్ పౌడర్, క్రిమిసం హారక మందులు వినియోగించి నీటి నాణ్యతను మెరుగుపరచాలని, గ్రామా ల్లో దోమల నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుగ్గా పాల్గొనాలి




మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

వట్టిపల్లి జూన్ 5 (వుదయం ప్రతినిధి)

మండల పరిధిలోని వట్టిపల్లి లో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆందోల్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు మరియు ఓటరు జాబితా సవరణపై సన్నాహక సమావేశం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అందోల్ నియోజకవర్గ బీఆ ర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ పట్నం మాణిక్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సభ్య త్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ స్థాయి వరకు విజయవంతంగా నిర్వహించా లని నాయకులు సూచించారు. అలాగే ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని అర్హులైన ఓటర్ల పేర్లు నమోదు చేయించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన బీఆర్ఎ స్ పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం..



మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి

నిజాంపేట మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామానికి చెందిన దుంపతి మల్ల య్య(85) అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకు న్న గ్రామ సర్పంచ్ కనకరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు నవీ న్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జీడి నారాయణ, ధర్మ గోపాల్, ఓజ్జ స్వామి, బక్కోల వెంకటేష్,బిక్షపతి, రాజ్యం, గోపాల్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్: 28 మందికి రూ.3 లక్షల జరిమానా

**లైసెన్స్ లేని మరో 18 మందికి రూ.90 వేల ఫైన్**
**సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు వెల్లడి**

సిద్దిపేట, జూన్ 05 (వుదయం బ్యూరో)

సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ పోలీసులు జరిపిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన 28 మందికి, డ్రైవింగ్ లైసెన్స్ లేని 18 మందికి కోర్టు భారీ జరిమానా విధించింది. ఈ వివరాలను సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గత కొన్ని రోజులుగా పట్టణంలో నిర్వ హించిన ప్రత్యేక తనిఖీల్లో బ్రీత్ ఎనలై జర్ పరీక్షల ద్వారా మద్యం సేవించి నట్లు నిర్ధారణ అయిన 28 మందిని, అలాగే లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతూ పట్టుబడిన 18 మందిని పోలీసులు కోర్టులో హాజరుపరిచారు. ఈ వారం రోజుల్లో వీరిపై విచారణ జరిపిన సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు... డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన 28 మందికి తలో రూ.10,000 చొప్పున మొత్తం రూ.3,00,000/ జరిమానా విధించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని 18 మందికి తలో రూ.5,000 చొప్పున మొత్తం రూ.90,000/ జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ సందర్భం గా ట్రాఫిక్ సీఐ ముత్యం రాజు మాట్లాడు తూ.. రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ని ర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకూ ప్రమాదమని హెచ్చరించారు. భారీ జరిమానాల ఉద్దేశం ప్రజల్లో మార్పు, వాహనదారు ల్లో అవగాహన తేవడమేనని.. కాబట్టి ఎవరూ మద్యం సేవించి గానీ, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని ఆయన సూచించారు.

# ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి 'స్పష్టత' కరవు

**- పాలకులు మారినా ప్రాజెక్టుల సమస్యలు మారడం లేదు**
**- టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొంగళ్ళ రంజిత్ కుమార్**

గద్వాల జూన్ 05 (వుదయం కరస్పాండెంట్)




ఉమ్మడి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పరిశీలన కోసం సుడిగాలి పర్యటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం హడావుడికే పరిమితమయ్యారు తప్ప స్పష్టమైనటువంటి హామీ ఇవ్వకుండగా నిధులు కేటాయించకుండా వేనుదిరి గారని జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై ప్రాజెక్టుల యొక్క సమస్యలు మరియు భూసేకరణ పెండింగ్ ప్రాజెక్టులపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా ఉమ్మడి జిల్లా కు నిరాశ కల్పించారని టిఆర్ఎ స్ పార్టీ (తెలంగాణ రక్షణ సేన) రాష్ట్ర నాయకులు గొంగళ్ళ రంజిత్ కుమార్ తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో మాట్లాడుతూఉ మ్మడి జిల్లాలో నిన్న రెండు రోజులపాటు పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు సంబంధించిన ప్రాజె క్టులపై, జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్నటువంటి పెండింగ్ ప్రాజెక్టులపై ఎలాంటి స్పష్టత ఇవ్వకుండా, జిల్లా ప్రజలను నిరాశకు గురి చేశారని మం డిపడ్డారు. అలాగే పాలమూరురంగా రెడ్డి ప్రాజెక్టుకు డిండి ప్రాజెక్టు లింకు విషయమై ఉమ్మడి జిల్లా వాసులు వ్య తిరేకిస్తున్నప్పటికిని రద్దు చేయలేదని అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూరాల ప్రాజెక్టు, గుడ్డెందొడ్డి, ర్యా లంపాడు రిజర్వాయర్, గట్టు లిఫ్టు ప్రా జెక్టులపై అనేకమైన హామీలు ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేసినప్పటికీ, ప్రాజె క్టులపై పూర్తి మొండి చేయి చూపారని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్టు పూడికతీత తీయక పోవడం వల్ల పూర్తి స్థాయిలో నిల్వ చేయలేకపోతున్నారని అలాగే నాలుగు టీఎంసీల సామర్థ్యం ఉన్న ర్యాలంపాడు ప్రాజెక్టు లీకేజీల కారణంగా రెండు టీఎంసీలకు మించి పూర్తిస్థాయిలో నింపడం లేదన్నారు. ఈ సమస్యతో జిల్లాలో సాగునీరు అందక రైతులు గోస పడుతున్నారని తెలిపారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా రెండు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తున్నామని ప్రగల్భాలు పలుకుతు న్న పాలకులు ఇప్పటికీ కనీసం ఎనభై వేల ఎకరాలకు కూడా సాగునీరు అందించడం లేదని అన్నారు. తుంగభ ద్ర, కృష్ణానది చుట్టూ నీరున్నా నడిగడ్డ ప్రాంతం కరువు నేలగా మారిందని, అనేక ప్రభుత్వాలు హామీలు ఇచ్చినప్ప టికీ గట్టు ఎత్తిపోతల పథకం పూర్తి కాలే దన్నారు. అలాగే గుడ్డెందొడ్డి ప్రాజెక్టును పెంపు సాధించి, సాగునీరు అందిస్తామ ని చెబుతున్న ప్రభుత్వాలు, పాలకులు హామీలు నెరవేర్చడం లేదని తెలిపారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలో భాగంగా ఉన్న గుడ్డెందొడ్డి కుడి, ఎడమ కాల్వలు అసంపూర్తిగా ఉండడంతో రైతులకు సాగునీరు అందడం లేదు అని అన్నారు. నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం ద్వారా కాల్వలకు మరమ్మతులు పూర్తి చేయకుండా, భూసేకరణ పూర్తి చేయకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. జూరాల ప్రాజెక్టును పూర్తిస్థా యిలో పూడిక తీస్తే, 9 టి.ఎం.సి లకు పైగా నీటి సామర్థ్యం నిల్వ ఉంచడానికి అవకాశం ఉంటుందని, అలాగే ప్రాజెక్టు యొక్క గేట్లు మరమ్మతులు చేపట్టడాని కి త్వరితగతిన నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుల యొక్క సమస్యలను తీర్చాల ని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన టి ఆర్ఎస్ నాయకులు, మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు, మండల నాయకులు లక్ష్మన్న, మల్దకల్, మునెప్ప, సుభాష్, శాంతన్న, గోవిందు, కృష్ణ, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ

**-"ప్రకృతి స్ఫూర్తితో.. వాతావరణం కోసం.. మన భవిష్యత్తు కోసం.."**

సంగారెడ్డి వుదయం



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం, మొక్కల నాటకం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ప్రపంచ పర్యావరణ దినోత్సవ థీమ్‌గా "ప్రకృతి స్ఫూర్తితో.. వాతావరణం కోసం.. మన భవిష్యత్తు కోసం.." అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పర్యావరణ పరిరక్షణ అవసరంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించా లని, వర్షపు నీటిని సంరక్షించడంతో పాటు భూగర్భ జలాలను పొదుపుగా వినియోగించాలని సూచించారు. అలాగే రసాయన ఎరువుల వినియో గాన్ని తగ్గించి, భూసారాన్ని కాపాడే సేంద్రీయ ఎరువులు మరియు సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించారు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం లభిం చడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని తెలిపారు. అవగాహన కార్యక్రమం అనంతరం గ్రామంలోని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జ్యోతి (DRDO) హాజరయ్యారు. అతి థులుగా మధులత (ఏపీడీ ), నిహారిక (ఎంపీడీఓ ), శ్రీకాంత్ (ఎంపీవో ), జె. వెంకట్ (జిల్లా జీవవైవిధ్య కోఆర్డినేటర్), స్వామి (ఎస్ బీఎం గ్రామీణ), ప్రవీణ్ (సర్పంచ్), వెంకటేశం (పంచాయతీ కార్యదర్శి) పాల్గొన్నారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతి నిధులు, స్థానిక నాయకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు..

# నైపుణ్య శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తుల ఆహ్వానం

**- జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా**


గద్వాల జూన్ 05 (వుదయం కరస్పాండెంట్)


నిరుద్యోగ ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీ యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు శిక్షణ భాగస్వాముల నుండి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా శుక్రవారం తెలిపారు.2026-27 ఆర్థిక సంవత్స రానికి గాను తెలంగాణ ప్రభుత్వం, మైనారిటీల సంక్షేమ శాఖ, తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, క్రిస్టి యన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ట్రైనింగ్, ఎంప్లాయిమెంట్ అండ్ ప్లేస్మెంట్ ప్రోగ్రా మ్ కింద జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన నిరుద్యోగ ముస్లిం మరియు క్రిస్టియన్ మైనారిటీ యువతకు వివిధ వృత్తి నైపుణ్య కోర్సుల్లో శిక్షణ అందించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి, అంతకంటే పై స్థాయి విద్యార్హత కలిగిన యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించే లక్ష్యంతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం వంటి సంస్థల ద్వారా గుర్తింపు పొందిన అర్హత కలిగిన శిక్షణ భాగస్వాముల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల శిక్షణ సంస్థలు తమ దరఖాస్తులను 2026 జూన్ 12వ తేదీ సాయంత్రం 5.00 గంటలలోపు జిల్లా మైనారిటీల సంక్షేమ కార్యాల యం, రూమ్ నెం. F8, ఐడీఓసీ కాంప్లె క్స్, జోగులాంబ గద్వాల జిల్లా కార్యాల యంలో సమర్పించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు మరియు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించడం ప్రధాన లక్ష్య మని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7013032567 నంబర్‌ను సంప్రదిం చవచ్చని పేర్కొన్నారు.

# భారీగా పెరిగిన భూముల రేట్లు ...!

**వ్యవసాయ భూముల విలువ 50 నుంచి 100% పెంపు**
**అత్యధిక పెంపు కోకాపేటలో**
**5 తారీకు నుంచి అమల్లోకి వచ్చిన సవరించిన రేట్లు**
**మార్కెట్ విలువల ప్రభావం రియల్ ఎస్టేట్ రంగంపై ఎలా ఉంటుంది.**

వికారాబాద్ జూన్ 5 (వుదయం బ్యూరో)






తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ భూముల రేట్లు రాష్ట్ర ప్రభుత్వం భ భారీగా పెంచింది. ఐదవ తారీకు నుంచి అమల్లోకి వచ్చిన సవరించిన రేట్ల కారణంగా సామాన్య రైతులు కొంత ఇబ్బంది పడే అవకాశాలు కనిపిస్తు న్నాయి. శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చిన రేట్ల కారణంగా గురువారం సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో బారిగ సందడి నెలకొంది. తెలంగాణ వ్యా ప్తంగా సవరించిన భూముల మార్కెట్ విలువలు ఐదవ తేదీ న నుంచే అమల్లోకి వచ్చాయి. ప్రభుత్వ నిర్ణయంతో సబ్‌రిజి స్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల మోత మోగనుంది. వ్యవసాయ భూముల విలువలను ఏకంగా 50 నుంచి 100 శాతం వరకు పెంచేయడంతో రియల్ ఎస్టేట్ సరికొత్త అధ్యాయం మొదలైంది. ఎకరం పొలం ధర 2.75 లక్షలుసర్కా ర్ నిర్ణయంతో వ్యవసాయ భూముల మార్కెట్ విలువలు భారీగా పెరిగాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎకరం భూమి విలువను కనిష్ఠంగా రూ.2.75 లక్షలు గా నిర్ణయించారు. మున్సిపాలిటీల్లో రూ.5 లక్షలు, హెచ్‌ఎండీఏలో రూ.10 లక్షలు, ఓఆర్ఆర్ పరిధిలో రూ.15 లక్షలుగా నిర్ణయించారు. ఓపెన్ ప్లాట్ల ధరలు సైతం భారీగా పెరిగాయి. ప్రస్తుత ధరలపై 100% పెరిగాయి.ఓఆర్ఆర్ పరిధితో పాటు కోకాపేట, రాయదుర్గం వంటి ఏరియాల్లో రేట్లు భారీగా భారీగా పెరిగాయి.తెలంగాణలో భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్ల కొనుగోలు, అమ్మకాలపై ప్రభావం చూపే కీలక నిర్ణయం అమల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సవరించిన కొత్త మార్కెట్ విలువలు జూన్ 5 నుంచి అమలులోకి వచ్చాయి. ఇకపై రాష్ట్రంలోని 144 సబ్‌రి జిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే అన్ని రిజి స్ట్రేషన్లు కొత్త విలువల ఆధారంగానే నిర్వ హించనున్నారు. ప్రభుత్వం వ్యవసాయ భూముల మార్కెట్ విలువలను 50 నుంచి 100 శాతం వరకు పెంచింది. ప్లాట్ల విలువల్లో కూడా భారీ మార్పులు చేసింది. అపార్ట్‌మెంట్లకు మాత్రం 10 నుంచి 20 శాతం వరకు మాత్రమే పెంపు ఇచ్చింది. బహిరంగ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ మార్కెట్ విలువలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశంగా అధికారులు చెబుతున్నారు. రాష్ట్రం లో ఎకరాకు కనిష్ఠ మార్కెట్ విలువ గతంలో రూ.1.75 లక్షలు ఉండగా, మిగిలిన అదనపు రుసుమును చెల్లించా ల్సిందేనని, అప్పుడే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని పేర్కొన్నది.కరీంనగర్ వంటి కొన్ని ప్రాంతాల్లో పాత మార్కెట్ విలువలనే కొనసాగించారు. మార్కెట్ ధరలు, ప్రభుత్వ విలువల మధ్య పెద్దగా వ్యత్యాసం లేని ప్రాంతాల్లో మార్పులు చేయలేదు. అయితే అభివృద్ధి వేగంగా జరుగుతున్న ప్రాంతాలు, ఓఆర్ఆర్ పరిధి, ప్రధాన రహదారులు, వాణిజ్య కేంద్రాల సమీప ప్రాంతాల్లో గణనీయ మైన పెంపులు చేపట్టారు. మార్కెట్ విలువలు పెరిగినప్పటికీ రిజిస్ట్రేషన్ ఛార్జీల్లో ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం అమల్లో ఉన్న 7.5 శాతం రిజి స్ట్రేషన్ రుసుమే కొనసాగనుంది. అయితే కొత్త మార్కెట్ విలువల కారణంగా కొ నుగోలుదారులు చెల్లించాల్సిన మొత్తం రిజిస్ట్రేషన్ వ్యయం పెరగనుంది.ఇప్పటి కే రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్న వారికి కూడా కొత్త విలువలే వర్తిస్తాయి. అదనంగా చెల్లించాల్సిన మొత్తాన్ని భూ భారతి పోర్టల్ ద్వారా చెల్లించే అవకాశం కల్పించారు. ప్రజల సందేహాల నివృత్తి కోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు టోల్ ఫ్రీ నంబర్ 1800 599 4788, వాట్సాప్ నంబర్ 82476 19983లను అందుబాటు లో ఉంచారు. కొత్త మార్కెట్ విలువల ప్రభావం రియల్ ఎస్టేట్ రంగంపై ఎలా ఉంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరం గా మారింది. ఒకవైపు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ ఆదాయం పెరగనుండగా, మరోవైపు భూములు, ప్లాట్లు, ఫ్లాట్లు కొనుగోలు చేసే వారికి అదనపు భారం తప్పదని నిపుణులు అభిప్రాయపడు తున్నారు.

# ఊర్కొండపేట జిల్లా పరిషత్ 'బడిబాట' ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్

**-ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుంది_**
**- జెడ్ పి హెచ్ ఎస్ ఊర్కొండపేట లో చేరాలని ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం**

ఊర్కొండ న్యూస్ 5 వుదయం ప్రతినిధి



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల ను పెంచడం, వంద శాతం ప్రవేశాలు కల్పించడమే లక్ష్యంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఊర్కొండపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల (తెలుగు & ఇంగ్లీష్ మీడియం) ఆధ్వర్యంలో "బడిబాట ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్" కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే విద్యా సంవత్సరానికి గానూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు (HM) లత నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం స్థానిక కాలనీల్లో విస్తృతంగా పర్యటిం చింది. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలు ప్రారంభమైనట్లు ఉపాధ్యాయులు కరప త్రాలు, బ్యానర్లతో ప్రచారం నిర్వహించా రు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న అత్యాధునిక వసతులను తల్లిదండ్రులకు వివరిం చారు.ఘనమైన ఫలితాలే మా ప్రత్యేక తగడచిన విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో తమ పాఠశాల వి ద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గరిష్ఠంగా టాపర్లుగా నిలవగా, విద్యార్థులు 500 పైచిలుకు మార్కులతో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ప్రగతి నివేదిక లోని వివరాల ప్రకారం కరప త్రాన్ని ప్రజలకు చూపిస్తూ ప్రవేశాల ప్రాధాన్యతను వివరించారు.పాఠశాల ప్రత్యేకతలు ఉచిత సౌకర్యాలు: అను భవజ్ఞులైన, సుశిక్షితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులచే బోధన. డిజిటల్ క్లాస్ రూములు, కంప్యూటర్ ల్యాబ్, అత్యాధు నిక సైన్స్ ల్యాబ్ వసతి. ఉచితంగా పా ఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల యూనిఫామ్స్ పంపిణీ. నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనంతో పాటు కోడిగుడ్ల సరఫరా. స్కౌట్ & గైడ్, కరాటే, యోగా మరియు క్రీడల్లో ప్రత్యేక శిక్షణ. కాంపిటీటివ్ వంటి ప్రతిభా పరీక్షలకు ప్రత్యేక కోచింగ్.ఈ ప్రత్యేక ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో హెచ్‌ఎం అబ్దుల్ రహీం పాటు ఉపా ధ్యాయులు ప్రసాద్ నాయుడు . హబీబ్ ఉనిస బేగం. పాండయ్య. సునీత రాణి. శివకుమార్. శోభన్ బాబు. పీటి జగన్ మరియు పాఠశాల సిబ్బంది, స్థానిక సర్పంచ్. ఉప సర్పంచ్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.తల్లిదండ్రు లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

# "కుక్కల రాజ్యం.. నల్లకుంటలో ప్రజల బతుకులు భయం భయం!"

గద్వాల జూన్ 05 (వుదయం బ్యూరో)



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల పట్టణం నల్లకుంట ప్రాంతంలో వీధి కుక్కల బెడద మరోసారి భయానక రూపం దాల్చింది. శుక్రవారం రోజు ఉదయం నల్లకుంట నివాసి ఆర్. ఎం.బి. నరసిం హులుపై కుక్కలు గుంపుగా దాడి చేసి తీవ్రంగా కరిచడం తో రక్తస్రావం కావడం స్థానికులను కలవరపాటుకు గురిచేసింది. బాధి తుడిని వెంటనే చికిత్స కోసం తరలిం చగా, ఈ ఘటనతో ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. వీధి కుక్కల సమస్యపై గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సి లర్లు ప్రస్తావించి, తక్షణ చర్యలు తీసు కోవాలని అధికారులను కోరినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితం కనిపిం చకపోవడం గమనార్హం. సమస్య తీవ్రత పెరుగుతున్నా మున్సిపల్ యంత్రాంగం మాత్రం ప్రేక్షక పాత్రకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నల్లకుంట లో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ చిన్నారులు, మహిళలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయపడే పరి స్థితి నెలకొంది. ఒక వ్యక్తిపై దాడి జరిగి గాయాలపాలైన తర్వాత కూడా అధికా రులు స్పందించక పోతే, మరింత పెద్ద ప్రమాదం జరిగే వరకు వేచి చూస్తున్నా రా అని ప్రజలు ప్రశ్నిస్తు న్నారు. కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు ప్రస్తావించినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన వీధి కుక్కల సమస్యపై ఇకనైనా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. మరో ఘటన జరగక ముందే నల్లకుంటలో కుక్కల బెడదను పూర్తిగా నివారించాలి" అని 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ డిమాండ్ చేశారు. ప్రజల భద్రత కంటే అధికారుల నిర్లక్ష్యమే ముఖ్యమా..? అనే ప్రశ్న ఇప్పుడు నల్లకుంట వాసుల నుంచి గట్టిగా వినిపిస్తోంది. వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# గద్వాల జట్టుపై నారాయణపేట విజయం



నారాయణపేట టౌన్ జూన్05(వుదయం ప్రతినిధి)

నారాయణపేట బాలాజీ ఐ టి ఐ కాలేజీ మైదానంలో ఎచ్ సి ఎ ఆధ్వర్యంలో శుక్రవారం అండర్ శుక్రవారం 16 ఏళ్ల క్రికెట్ మ్యాచ్ లో గద్వాల నారా యణపేట జట్లు తలపడగా ఈ మ్యాచ్ లో గద్వాల పై నారాయణపేట జట్టు విజయం సాధించిందని క్రికెట్ సమ్మర్ కోచింగ్ కార్యదర్శి రమణ తెలిపారు. ఎచ్ సి ఎ పరిశీలకుడు మన్నాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మ్యాచ్ లో గద్వాల జట్టు మొదటి బ్యాటింగ్ చేసి 114 పరుగుల కు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన నారాయణ పేట జట్టు 7 వికెట్ల ఆధిక్యంతో విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎచ్ సి ఎ.పరిశీలకుడు మన్నాన్ మాట్లాడుతూ గెలుపు ఓటమి సహజమని ఒడిన వారు గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో క్రికెట్ కోచ్ లు క్రీడా కారులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ప్రేమిద్దాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం



మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్

అయిజ జూన్ 05 (వుదయం ప్రతినిధి)

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంద ర్భంగా శుక్రవారం ఐజ పట్టణంలోని గద్వాల్ రోడ్డు నందు మున్సిపల్ చైర్మన్ సి.ఎం. సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మహిళా సంఘాల ఆర్పీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలతో కలిసి మొక్కలు నాటారు.ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత. ఒక్కో వ్యక్తి ఒక్కో మొక్క నాటి దానిని సంరక్షిస్తేనే భవిష్య త్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశు భ్రమైన వాతావరణం అందించగలం" అని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరుగుతు న్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యల కు చెట్ల పెంపకమే శాశ్వత పరిష్కార మని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, నీటిని సంరక్షించి, ప్రకృతిని ప్రేమిస్తూ పచ్చదనాన్ని పెంపొందించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో *1వ వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, మున్సిపల్ అధి కారులు, మహిళా సంఘాల ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ బాడీ మీటింగ్..



మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి

నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవా రం గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ కార్యదర్శి సరిత దేవి,ల ఆధ్వర్యంలో పాలకవర్గం బాడీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా మిషన్ భగీరథ ఏఈ బిక్షపతి హాజరై మాట్లాడుతూ గ్రామంలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీ ర్చేందుకు గ్రామస్తుల సహకారం ఉండా లన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యదర్శులకు సన్మానం..



మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి

నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన కార్యదర్శిగా పదవి బాధ్యతలు స్వీకరిం చిన సరిత దేవి,ని గతంలో కార్యదర్శిగా సేవలు అందించి బదిలీపై వెళ్తున్న నర్సింలు,ను శుక్రవారం గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ తోటి పాల కవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ బదిలీలో భాగంగా నిజాంపేట నుండి కొండపాక రించిన పాలకవర్గం గ్రామస్తులకు ధన్య వాదాలు తెలిపారు. ఉప సర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్, బండారి ఎల్లం, తాడెం లత, సంధ్యారాణి,నజీమా,నగేష్, దుర్గ య్య, పుష్ప సుధాకర్, సవిత మహేష్, పంజా మీనా బాబు, కారోబార్ కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలి
- బక్రీద్ హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు సిబ్బంది చేసిన కృషి అభినందనీయం












జగిత్యాల జూన్ 05 (వుదయం ప్రతినిధి) సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పని చేయాలని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ సూచించారు శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ముఖ్యంగా పోక్సో గ్రేవ్ నాన్ గ్రేవ్ ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు మహిళలు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు అలాగే జిల్లాల రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు

నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు

సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ప్రతి పట్టణం కాలనీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు వ్యాపారులకు వివరించాలని సూచించారు దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు భూవివాదాలు పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు ఇటీవల జరిగిన బక్రీద్ హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు ఈసందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణ డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి రాములు ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలు పాల్గొన్నారు

# త్వరలో పూర్తికానున్న ధాన్యం కొనుగోలు...









కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని శనివారంతో ధాన్యం కొనుగోలు పూర్తవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు తెలిపారు నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండల కేంద్రం తోపాటు వర్షకొండ వేముల గుర్తి గ్రామాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆయన పత్రికలతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలంలో శుక్రవారం వరకు 60 వేల క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేశామని ధాన్యం కొనుగోలు చేశామని శనివారంతో మిగతా ధాన్యం కొనుగోలు కూడా పూర్తి అవుతుందన్నాడు అదేవిధంగా మల్లాపూర్ మండలంలో 45 వేల క్వింటాళ్ల కొనుగోలు చేశామని మిగతాది శనివారంతో పూర్తవుతుందని పేర్కొన్నారు దీంతో పాటు మెట్పల్లిలో 60 వేల రూపాయలు కొనుగోలు చేశామని కోరుట్లలో 36వేల తొమ్మిది వందల క్వింటాళ్లు ఇప్పటివరకే కొనుగోలు చేశామన్నారు ఇది ఒక రికార్డు అని ఇప్పటివరకు ఎప్పుడు కూడా ఈ స్థాయిలో కొనుగోలు చేయలేదని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రైతులను నానా ఇబ్బందులకు గురి చేశారని టీఆర్ఎస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చివరి ధాన్యం గింజ వరకు చివరి మొక్కజొన్న గింజ వరకు తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు కోరుట్ల నియోజకవర్గ రైతుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ సర్పంచ్ వెంకటి రామరాజు వార్డు సభ్యులు రాకేష్ చంద్రయ్య కూడా భూమన్న దూదిగం గంగాధర్ లింబాద్రి రాజు శ్రీనివాస్ నర్సయ్య రాజేందర్ శివకుమార్ మనోజ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జువ్వాడి





కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 14వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా కృషి పంటలు బాగా పడాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడు కృష్ణారావు తో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు మర్రిపల్లి జనార్ధన్ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు ఆశిరెడ్డి రాజేశం జనార్దన్ కాశిరెడ్డి సత్యం రెడ్డి జగదీశ్వర్ మేకల శ్రీనివాస్ నరేందర్ గౌడ్ తిరుపతి గౌడ్ అలకుంట గంగాధర్ ఆల్లెపు గంగాధర్ సోహెల్ అక్షయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి...

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ - వర్షా లకు ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలి
- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి



జగిత్యాల జూన్ 05 (వుదయం ప్రతినిధి) జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా వెల్గటూర్ మండలం పాశిగామ స్తంభంపెల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా వేగంగా నిర్వహించాలని సూచించారు ధాన్యం తూకం నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి వెను వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు వర్షాలకు కొనుగోలు చేసిన ధాన్యం తడవకుండా తగిన చర్యలు తీసుకోవాలని టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డివో మధుసూదన్ డీఎస్ఓ మనోజ్ కుమార్ డిఎం జితేంద్ర ప్రసాద్ తహసిల్దార్ ఎంపిడివో ఎంపివో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వృక్షో రక్షతి రక్షితః...

చెట్లను మనం రక్షిస్తే అది మనకు స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాల కాలం పూర్తయిన సందర్భంగా ఏక్ పెడ్ మా కే నామ్ పర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బొమ్మెన గ్రామంలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి పిలుపు మేరకు వృక్షో రక్షతి రక్షితః అనే నినాదంతో చెట్లను మనం పెంచితే దాని ద్వారా పర్యావరణహితం జరుగుతూ మనకు ఆక్సిజన్ ఇస్తుందని ప్రతి ఒక్కరు తమ తల్లి పేరు మీద మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ ఉప సర్పంచ్ తిరుపతి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేడ్ల రవి బిజెపి మండల నాయకులు పిడుగు ఆనంద్ రెడ్డి సురేష్ బాపురెడ్డి నర్సయ్య అభి గణేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత...

- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జిల్లా ఎస్పీ




జగిత్యాల జూన్ 05 (వుదయం ప్రతినిధి) పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలమని జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమైందన్నారు పెరుగుతున్న కాలుష్యం వాతావరణ మార్పులు భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు చెట్ల పెంపకం ఒక ప్రధాన పరిష్కార మార్గమని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం కూడా అంతే ముఖ్యమని ఎస్పీ తెలిపారు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలు సమాజంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు పోలీసు శాఖ కూడా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ సందర్భాల్లో మొక్కల నాటే కార్యక్రమాలు చేపడుతోందన్నారు పచ్చని పర్యావరణం స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఎస్పీ కోరారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి రాములు ఇన్‌స్పెక్టర్లు ఎస్ఐలు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు

# రైస్ మిల్లుల వద్ద ధాన్యం 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి...

హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) భీమారం మండలంలోని గంగా భవాని ఇండస్ట్రీస్ రంగాపూర్ గ్రామం లోని చైతన్య ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత ఈ సందర్భంగా రైస్ మిల్లులను తనిఖీ చేసి మిల్లర్లు హమాలీల సంఖ్య పెంచాలని ధాన్యంతో వచ్చిన లారీలను 24 గంటల్లోగా అన్లోడ్ అయ్యే విధంగా చూడాలని రైస్ మిల్లర్లు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకొని ధాన్యం కొనుగోళ్లు సజావుగా వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ధాన్యం అన్లోడింగ్ లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డిటి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది కేంద్రల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం...

మొక్కలు నాటుదాం భవిష్యత్తు తరాల కోసం బాటలు వేద్దాం... భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించేందుకు మొక్కలు నాటుదాం...



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) భారత ప్రధానిగా నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన అందించిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో కల్లూరు రోడ్డులోని త్రిశక్తి ఆలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనూప్ రావు ప్రత్యేక అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గద్దె భూమన్న రాష్ట్ర నాయకులు రుద్ర శ్రీనివాస్ లు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయాలని కొనియాడారు ప్రతి ఒక్క కార్యకర్త ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు వృక్షో రక్షతి రక్షితః! ప్రకృతిని దైవంగా భావించే గొప్ప సంస్కృతి మన భారతదేశానిది పశ్చాత్తాపం లేని సంస్కృతికి భిన్నంగా ప్రకృతిని పూజించే మన సాంస్కృతిక వారసత్వాన్ని అద్భుతంగా పునరుద్ధరిస్తోంది ఈ సందర్భంగా జన్మనిచ్చిన తల్లిని జీవనాధారమైన భూమాతను స్మరిస్తూ మొక్కలు నాటుదామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్ జిల్లా నాయకులు సుదవేని మహేష్ గిన్నెల శ్రీకాంత్ మేకల గణేష్ చేటపెల్లి ఓంప్రకాష్ మైదం సత్యనారాయణ ఉప్పులూటీ రాఘవులు రాధారపు సత్యనారాయణ ధమ్మా సంతోష్ రాగంశెట్టి సాయి నారవేని విజయ్ బాల్క ప్రేమ్ సాగర్ ఇర్నాల స్వామి కైరంకొండ రాజగంగాధర్ అందుర్తి రమేష్ కుంట నారాయణ బిజెపి బీజేవైఎం వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటక సర్పంచ్ లతీక





కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ అధ్యక్షతన ప్రపంచ పర్యావరణ దినోత్సవ 2026 సందర్భంగా ప్రత్యేక గ్రామసభ సమావేశం ఏర్పాటు చేశారు గ్రామ సభ అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలోని పలుచోట్ల మొక్కలు నాటారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సరికెళ్ళ లతిక నరేష్ లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అందులో భాగంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరిగెళ్ళ లతిక నరేష్ డిఎల్పిఓ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి ఏఎన్ఎం ఆశ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.